News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 05 | సంచిక :211 | ఖమ్మం | శనివారం, సెప్టెంబర్ 5, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారు..?



- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు
- 'వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి
- అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వదానికి రేవంత్‌రెడ్డి ఎవరు?
- అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

హైదరాబాద్

ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డిని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. భాజపా జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సత్కార సభకు రామ చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

వివరాలు 2లో..



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

# నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దు

- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



హైదరాబాద్

కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతో పాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం

వివరాలు 2లో..

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

# మంత్రుల్లో కొత్త టెన్షన్!

- మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ
- మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం
- జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా?
- కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది.
- కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది.



హైదరాబాద్

తెలంగాణ మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా? అనే ఉత్కంఠ మొదలైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోననే టెన్షన్‌లో ఇటు మంత్రులు.. అటు ఆశావహులు కనిపిస్తున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ ఎపిసోడ్‌పై మూడ్ ఆఫ్ ఎమ్మెల్యేల నివేదికకు సీఎం రేవంత్

వివరాలు 2లో..



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

# విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు

తెలుగురాష్ట్రాలకు కేఆర్ఎంబీ కీలక సూచనలు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని ప్రాజెక్టుల నుంచి దిగువకు విడుదల చేయొద్దని పేర్కొంది. పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదలను నియంత్రించాలంది. రెండు రాష్ట్రాల(ఏపీ, తెలంగాణ) నీటి అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, ఉమ్మడి జలాశయాల్లో నీరు తక్కువగా ఉన్నందువల్ల పొదుపుగా వాడుకోవాలని సూచన చేసింది. కష్టకాలంలో తాగునీటికే ప్రాధాన్యం ఇవ్వాలని విభజన చట్టం నిర్దేశిస్తోందని కేఆర్ఎంబీ స్పష్టం చేసింది.

కృష్ణా జలాల అంశంపై ప్రతిష్టంభన వీడలేదు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పూర్తి స్థాయి బోర్డు సమావేశంలో తేల్చాలని నిర్ణయించారు. రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలు, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల్లోని నీటి నిల్వలపై చర్చించేందుకు హైదరాబాద్ జలసౌధలో జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేకపోయారు.

**కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసిన ఏపీ :**

శ్రీశైలం నుంచి తెలంగాణ విద్యుదుత్పత్తిపై కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ ఫిర్యాదు చేసింది. విద్యుదుత్పత్తికి వాడటం వల్ల నిల్వలు వేగంగా తగ్గుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. దీనిపై కేఆర్ఎంబీ స్పందించి తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శికి కృష్ణా బోర్డు లేఖ రాసింది. విభజన చట్టంలోని నిబంధనలు ప్రస్తావించింది. విద్యుత్ అవసరాలతో పోలిస్తే సాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది. సాగునీటి అవసరాల కంటే తాగునీటికే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపింది. విభజన చట్టం నిబంధనలను గౌరవించి, అమలుచేయాలంది. ముఖ్యంగా తాగునీటి అవసరాలు కాపాడాలని తెలంగాణను కోరింది. తాగునీటి అవసరాలు రక్షించాలని ఇప్పటికే పలుసార్లు చెప్పామని లేఖలో పేర్కొంది.

**మరోసారి భిన్నాభిప్రాయాలు :**

కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీశ్ కాంబోజు అధ్యక్షతన జరిగిన సమావేశానికి తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నరసింహమూర్తితో పాటు రెండు రాష్ట్రాలకు చెందిన ఇంజినీర్లు హాజరయ్యారు. ప్రస్తుత నీటి లభ్యత, తాగునీటి అవసరాలు, శ్రీశైలం--నాగార్జునసాగర్ జలాశయాల పరిస్థితి, నీటి విడుదలపై సమావేశంలో చర్చ జరిగింది. కృష్ణా జలాల పంపిణీపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య మరోసారి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.




**వాడీవేడిగా కేఆర్ఎంబీ సమావేశం :**

రెండు రాష్ట్రాలు తమ వాదనలు బలంగా వినిపించడంతో సమావేశాలు వాడివేడిగా సాగింది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ సహా ఇతర మార్గాల ద్వారా ఎక్కువ నీటిని తరలించుకుంటున్నారని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. శ్రీశైలం వద్ద తెలంగాణ జలవిద్యుత్ ఉత్పత్తి చేసి దిగువకు నీటిని వాడుకుంటున్నారని ఏపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. నీటి వాటా విషయంలో ఇరు రాష్ట్రాలు తమ తమ వాదనలకే కట్టుబడటంతో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఈ అంశాలను సెప్టెంబర్ నాలుగో వారంలో నిర్వహించే బోర్డు పూర్తి స్థాయి సమావేశంలో విస్తృతంగా చర్చించి నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు.

**పాత నిష్పత్తి సరికాదని వాదన :**

ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలను 50:50 నిష్పత్తిలో పంచాలని తెలంగాణ కోరింది. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబు పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో పాత 66:34 నిష్పత్తిని అమలు చేయడం సరికాదని తెలంగాణ వాదించింది. రాష్ట్ర అవసరాల దృష్ట్యా తెలంగాణకు మొత్తం 200 టీఎంసీల నీరు అవసరమని, అందుకు అనుగుణంగా నీటి కేటాయింపులు చేయాలని కోరినట్లు రమేశ్ బాబు తెలిపారు. 66:34 నిష్పత్తిని గత మూడేళ్లుగా తెలంగాణ అంగీకరించడం లేదు. పోతిరెడ్డిపాడు నుంచి నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ నీటిని తరలిస్తోంది, ప్రస్తుతం వెలిగొండ నుంచి కూడా నీటిని తీసుకుంటోంది. ఈ అంశాలన్నింటినీ సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే కేఆర్ఎంబీ పూర్తి స్థాయి సమావేశంలో సమగ్రంగా చర్చిస్తాం - రమేశ్ బాబు, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్

**ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు :**

త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం రాలేదని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 66:34 నిష్పత్తి ప్రకారం తెలంగాణ, ఏపీకి నీటి విడుదలకు ఉత్తర్వులు ఇవ్వాలని తాము కోరినట్లు చెప్పారు. వచ్చే ఆగస్టు వరకు తమ రాష్ట్ర తాగునీటి అవసరాల కోసం 104 టీఎంసీల నీరు అవసరమని కోరినట్లు వెల్లడించారు.

తెలంగాణ 200 టీఎంసీల నీటిని కోరింది, ఆ ప్రతిపాదన సహేతుకంగా లేదు. తెలంగాణకు అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. పోతిరెడ్డిపాడు, వెలిగొండ ద్వారా తీసుకుంటున్న నీరు మా రాష్ట్ర వాటా నుంచే తీసుకుంటున్నాం, ఎవరి వాటాను అడగడం లేదు - నరసింహమూర్తి, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్

# కొండా రాజకీయం... ఇప్పుడే మొదలు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం పెద్ద చర్చగా మారింది. మంత్రి పదవిలో ఉన్న సురేఖను సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ నుంచి తప్పించారు. గవర్నర్ కూడా దీనికి ఆమోదం తెలిపారు. ఆ తర్వాత కొండా సురేఖ శాఖలు సీఎం దగ్గరకు చేరాయి. విమర్శలు, వివరణలు, రిపోర్టుల తర్జనభర్జన తర్వాత.. కొండా సురేఖ ఎపిసోడ్‌కు ఎండ్ కార్డ్ పడింది.. దీంతో ఒక్కసారిగా కొండా కుటుంబం రాజకీయ భవిష్యత్తుపై చర్చ మొదలైంది. ఈ గొడవ ఒక్కరోజులో మొదలైంది కాదు. కొండా సురేఖ కూతురు సుష్మిత పటేల్ సీఎం రేవంత్‌రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేయడంతో అసలు గొడవ మొదలైంది. ముఖ్యంగా పరకాల సీటు విషయంలోనే కొండా కుటుంబానికి, రేవంత్‌రెడ్డి వర్గానికి మధ్య దూరం పెరిగిందనే చర్చ ఉందిపరకాల సీటు విషయంలో సుష్మితకు ఆసక్తి ఉందనే వార్తలు వచ్చాయి. కానీ అక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే మళ్లీ ముందుకు తీసుకెళ్తామని రేవంత్‌రెడ్డి చెప్పడంతో సమస్య మరింత పెరిగింది. సురేఖ మాత్రం కూతురు చేసిన మాటలకు తనను బాధ్యురాలిని చేయడం సరికాదని చెబుతున్నారు. కూతురు పెద్దదైందని, ఆమె మాటలకు తాను బాధ్యత వహించాల్సిన అవసరం లేదని ఆమె వాదిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పెద్దలు మాత్రం పార్టీ విషయంలో క్రమశిక్షణ తప్పక పాటించాల్సిందే అన్న చందంగా వ్యవహరించారు.పరకాల పేరు ఈ గొడవలో పదేపదే వినిపించడం వెనుక రాజకీయ లెక్క ఉంది. కొండా కుటుంబానికి వరంగల్ ప్రాంతంలో చాలా ఏళ్లుగా రాజకీయ పరిచయాలు ఉన్నాయి. అదే సమయంలో రేవంత్‌రెడ్డి అక్కడ తనకు నమ్మకమైన నాయకులను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్నారు. ఇద్దరి దారులు వేర్వేరుగా కనిపించడంతో దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. సురేఖ కూడా తనను ప్రభుత్వం పక్కన పెడుతోందని గతంలో కొన్ని సందర్భాల్లో అసంతృప్తి వ్యక్తం చేశారనే వార్తలు వచ్చాయి. అందుకే కూతురు చేసిన వ్యాఖ్యలు ఒక్కటే కారణం కాదని, ముందే కొంత దూరం పెరిగి ఉండొచ్చని రాజకీయంగా చర్చ జరుగుతోంది. అయితే ఇది రాజకీయ అంచనా మాత్రమే.కొండా సురేఖ కూడా మౌనంగా ఉండలేదు. తనను కావాలనే పక్కన పెట్టారని, తనపై కుట్ర జరిగిందని ఆమె ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరులు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులపై కూడా ఆమె ఆరోపణలు చేశారు. అయితే ఇవన్నీ సురేఖ చేసిన ఆరోపణలే. వాటిని నిజమని నిర్ధారించే ఆధారాలు బయటకు రాలేదు. కాంగ్రెస్ మాత్రం పార్టీ నిర్ణయానికి కట్టుబడి ముందుకు వెళ్లింది. దీంతో మంత్రి పదవి పోయింది.ఇక్కడే అసలు రాజకీయం కనిపిస్తోంది. ఇది కేవలం ఒక మంత్రి పదవి పోయిన వ్యవహారం మాత్రమే కాదు. పార్టీలో ఎవరికి ఎంత బలం ఉంది, ఎవరితో ఎవరు కలిసి నడుస్తున్నారు, వచ్చే ఎన్నికల నాటికి ఎవరి మాట ఎంత వరకు చెల్లుతుంది అన్న లెక్కలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవహారంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన ఆరోపణలు కూడా కలకలం రేపాయి. డబ్బుల పంపకానికి సంబంధించిన



గొడవ వల్లే సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించారని ఆయన ఆరోపించారు. అవినీతి కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నారని కూడా ఆయన అన్నారు. అయితే రాజాసింగ్ చెప్పింది ఆరోపణ మాత్రమే. దానికి ఇప్పటివరకు బలమైన ఆధారం బయటకు రాలేదు. సురేఖ కూడా తనపై అలాంటి ఆరోపణలు లేవని చెబుతున్నారు. కాబట్టి ఈ మాటలను రాజకీయ ఆరోపణలుగానే చూడాలి.సురేఖను తప్పించిన తర్వాత ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన పదవుల్లో బీసీ మహిళలకు చోటు కల్పించింది. గద్వాల్ విజయలక్ష్మి, నేరెళ్ల శారద, జీ. సుధారాణిలకు కీలక బాధ్యతలు ఇచ్చారు. ఈ మార్పులను కొందరు రాజకీయంగా చూస్తున్నారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఏర్పడే ప్రభావాన్ని సర్దుబాటు చేసే ప్రయత్నంగా కొందరు భావిస్తున్నారు. అయితే ప్రభుత్వం మాత్రం ఇదే కారణంతో ఈ నియామకాలు చేసిందని అధికారికంగా చెప్పలేదు. తెలంగాణలో మంత్రి పదవిలో ఉండగానే బయటకు వెళ్లాల్సి వచ్చిన సందర్భాలు గతంలోను ఉన్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో 2015లో తాటికొండ రాజయ్యను మంత్రి పదవి నుంచి తప్పించారు. ఆ తర్వాత 2021లో ఈటల రాజేందర్‌ను కూడా కేబినెట్ నుంచి తొలగించారు. ఈటలపై భూముల విషయంలో ఆరోపణలు రావడంతో ఆయన శాఖను తీసుకుని, ఆ తర్వాత కేబినెట్ నుంచి బయటకు పంపారు. ఈ ఆరోపణలను ఈటల ఖండించారు. తనకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని కూడా ఆయన అప్పట్లో చెప్పారు. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం కూడా అదే వరుసలో మరో రాజకీయ ఘటనగా మారింది. అయితే మూడు ఘటనలకు మూడు వేర్వేరు కారణాలు ఉన్నాయి. అందుకే వాటిని ఒకే గాటన కట్టడం సరికాదు.మంత్రి పదవి పోయిందంటే కొండా కుటుంబం రాజకీయంగా అయిపోయిందని చెప్పలేం. వరంగల్ ప్రాంతంలో కొండా కుటుంబానికి ఇంకా పరిచయాలు, అనుచరులు ఉన్నారు. సురేఖకు కూడా తనకంటూ రాజకీయ బలం ఉంది. అందుకే ఇప్పుడు అందరి చూపు కొండా కుటుంబం తర్వాత ఏం చేస్తుందనే దానిపైనే ఉంది. కాంగ్రెస్‌లోనే ఉండి ముందుకు వెళ్తారా, కొంతకాలం మౌనంగా ఉంటారా, లేక మరో దారి చూసుకుంటారా అన్నది కాలమే చెప్పాలి.మొత్తానికి కూతురు చేసిన వ్యాఖ్యలతో మొదలైన గొడవ, పరకాల సీటు దగ్గర పెరిగిన దూరం, పార్టీలో పెరిగిన గ్యాప్, చివరకు మంత్రి పదవి పోయే వరకు వెళ్లింది. కానీ ఇంతటితో కొండా సురేఖ రాజకీయ కథ ముగియలేదు. కుర్చీ పోయింది. ఇక కొండా కుటుంబం వేసే తర్వాతి అడుగే తెలంగాణ రాజకీయాల్లో అసలు ఆసక్తికరమైన అంశంగా మారనుంది.

## నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దు

-మొదటిపేజీ తరువాయి

పురోగతిని అడిగి తెలుసుకున్నారు.

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశం**

అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

**హకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ఆరా**

దౌలతాబాద్ మండలం గోకఫసల్వాద్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**అధికారులకు దిశానిర్దేశం**

430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారు..?



-మొదటిపేజీ తరువాయి

అధికార పార్టీలకు మద్దతునిస్తూ ఒవైసీ సోదరులు బాగుపడుతున్నారే తప్పితే.. వాళ్ల వల్ల ఏ ఒక్క ముస్లిం జీవితం బాగుపడలేదు. బెంగాల్‌లో మమతా బెనర్జీ దేశ వ్యతిరేక శక్తులను ప్రోత్సహించినట్లే.. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలోకి చొరబాటుదారులను, రోహింగ్యాలను తీసుకొస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో కూడా ఏ స్థాయిలో దోచుకున్నారో వారి కుటుంబసభ్యులే చెబుతున్నారు. బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ ఫ్యామిలీ, కాంగ్రెస్ పాలనలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారు" అని రామచందర్‌రావు అన్నారు.

## మంత్రుల్లో కొత్త టెన్షన్!

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు. అలాగే ఆమెను తొలగించడంతో కేబినెట్‌లో ముగ్గురికి అవకాశం లభించనుంది. అయితే సురేఖ స్థానంలో మహిళకే చాన్స్ ఇవ్వాలని రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పలువురి పేర్లు తెర మీదకు వస్తున్నాయి. అయితే కేబినెట్‌లో ఖాళీగా ఉన్న స్థానాలను భర్తీ చేయడంతోపాటు.. కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది. మంత్రుల్లో మరికొందరిని తప్పించి కొత్తవారికి అవకాశం కల్పించే అంశంపైనా అధిష్ఠానం, సీఎం మధ్య చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అధిష్ఠాన నేతలతో భేటీల సందర్భంగా ఆయా అంశాలపై ఆయన, సీనియర్ మంత్రులు చర్చించినట్లు సమాచారం. రెండ్రోజుల పాటు సొంతూరిలో పర్యటించనున్న సీఎం రేవంత్.. సీనియర్ మంత్రులతో మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నారు. దీంతో ప్రస్తుత మంత్రుల్లో ఎవరికి పదవులు ఉంటాయో.. ఎవరికి శాఖలు మారతాయోనన్న టెన్షన్ నెలకొంది. మరోవైపు మంత్రి పదవుల కోసం పలువురు ఆశావహ ఎమ్మెల్యేలు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు సమాచారం. కొత్తగా ఎవరికి అవకాశం ఇవ్వాలి? సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను ఎలా సర్దుబాటు చేయాలి? అనే అంశాలపైనా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీంతో కేబినెట్ విస్తరణా.. పూర్తిస్థాయి ప్రక్షాళనా.. లేక రెండూ కలిపి చేస్తారా? అన్నదే ఇప్పుడు తెలంగాణ కాంగ్రెస్‌లో హాట్‌టాపిక్‌గా మారింది.

## కల చెదిరింది...

**వరంగల్ :** మంత్రివర్గం నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడంతో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలు ప్రారంభం కానున్నాయి. రాజీనామా చేసి ఉంటే పార్టీలో పరిస్థితులు మారాకా మంచి రోజులు వస్తాయని అనుకునేవారు. కానీ హైకమండ్ ను సైతం ధిక్కరించడంతో ఉద్వాసన తప్పలేదు. స్వయంగా ముఖ్యమంత్రి కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం, పార్టీ క్రమశిక్షణను ఖాతరు చేయకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చింది. బర్తరఫ్ తర్వాత ఇక కాంగ్రెస్ గూటిలో ఆత్మాభిమానంతో కొనసాగడం కొండా కుటుంబానికి ఏమాత్రం సాధ్యం కాదనే భావన రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది.హైకమాండ్ వద్ద తమ వాదనను వినిపించేందుకు ఢిల్లీకి వెళ్లి ఎంతగా ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. క్రమశిక్షణా ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించిన ఏఐసీసీ పెద్దలు సైతం వీరి విషయంలో ఎలాంటి ఉపశమనం ఇవ్వడానికి నిరాకరించారు. సంక్షోభం తలెత్తిన ప్రారంభ దశలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొండా సురేఖ స్వయంగా రాఖీ కట్టి వివాదానికి తెరదించే అవకాశాన్ని అందిపుచ్చుకున్నప్పటికీ, ఆ తర్వాత కూడా ఆమె శైలిలో మార్పు రాలేదు. ఏ దశలోనూ పరిస్థితిని చక్కదిద్దుకునేందుకు, డ్యామేజ్ కంట్రోల్ చేసేందుకు కొండా దంపతులు ప్రయత్నించకపోగా.. రోజురోజుకూ ఘర్షణాత్మక వైఖరిని ప్రదర్శిస్తూ పార్టీ అధినాయకత్వంతోనే తెగతెంపులు చేసుకునే స్థాయికి వివాదాన్ని తెచ్చుకున్నారు.కొండా దంపతుల రాజకీయ గతాన్ని పరిశీలిస్తే ఎక్కడా కూడా రాజీపడే తత్వం వారికి కనిపించదు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోనూ, ఆ తర్వాత బీఆర్ఎస్‌లోనూ అధిష్ఠానాలతో విభేదించే బయటకు వచ్చారు. తాజాగా కాంగ్రెస్‌లో కూడా తమ పాత ధోరణినే కొనసాగించి సొంత కాళ్లపై గొడ్డలి వేసుకున్నారు. కేబినెట్ నుంచి తప్పించిన వెంటనే వరంగల్ జిల్లాలో ప్రత్యామ్నాయంగా గుండు సుధారాణి, ఇతర బీసీ నేతలను రేవంత్ రెడ్డి తెరపైకి తీసుకురావడంతో క్షేత్రస్థాయిలోనూ కొండా కుటుంబానికి పట్టు సడలే ప్రమాదం ఏర్పడింది. దీంతో సొంత పార్టీలోనే ఉంటూ రాజకీయంగా మనుగడ సాగించడం వారికి దాదాపు అసాధ్యంగా మారింది.ఈ పరిస్థితుల్లో తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి, వరంగల్ కోటపై పట్టు నిలుపుకోవడానికి కొండా దంపతులు కొత్త రాజకీయ గమ్యాన్ని వెతుక్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది. వారి ఎదుట మిగిలి ఉన్న ఏకైక బలమైన ప్రత్యామ్నాయం భారతీయ జనతా పార్టీ మాత్రమే. తెలంగాణలో దూకుడుగా వెళ్తున్న బీజేపీ కూడా ఉమ్మడి వరంగల్‌లో బలమైన మాస్ లీడర్ల కోసం చూస్తున్న వేళ.. కొండా మురళి, సురేఖల చేరిక వైపు అడుగులు పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్‌కు రాంరాం చెప్పి కాషాయ కండువా కప్పుకోవడమే వారి తదుపరి రాజకీయ అస్త్రం అవుతుందన్న చర్చలు జోరందుకున్నాయి

## శ్రీ స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకున్న సీఐ దంపతులు

**సద్దలోనిపల్లిలో ఘనంగా కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు...**



**మల్దకల్ సెప్టెంబర్ 4:**జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గద్వాల సీఐ టంగుటూరి శీను దంపతులు స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయానికి చేరుకున్న సీఐ దంపతులకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు పాండు స్వామి, ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీఐ టంగుటూరి శీను మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న స్వయంభు కృష్ణాష్టమి బ్రహ్మోత్సవాలు ప్రజల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వయంభు కృష్ణస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో సద్దలోనిపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెల్లం నరసింహులు, ఎస్సై కొండ శ్రీహరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో బిఆర్ఎస్ పార్టీ వంట వార్పు నిరసన కార్యక్రమం. మాజీ డిసిసిబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి



**సి కె న్యూస్ సెప్టెంబర్ 4 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.**తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం నాడు వంటవార్పు కార్యక్రమాన్ని మాజీ డిసిసిబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ధర్మసాగర్ లో నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డిసిసిబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్రెడ్డి హాజరైనారు.స్థానిక ధర్మసాగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ నుండి, ధర్మసాగర్ వేలేర్ మండలాల బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలతో ,భారీ ర్యాలీతో ప్రారంభమై అమరవీరుల స్థూపం వరకు ఆటపాటలతో, డప్పుల వాయిద్యాలతో, కళాకారులతో, భారీ ర్యాలీ నిర్వహించి, అమరవీరుల స్తూపానికి పూలమాల వేసినారు.

మాజీ డిసిసిబి గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు హామీలు ఇస్తున్నామని చెప్పి ఏ ఒక్కటి నెరవేర్చలేదు, ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ప్రజలకు ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ, మహిళలకు నెలకు 2500 హామీ 33 నెలలకు ఒక్కొక్కరికి 82 వేల 500 బాకీ, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ఆడబిడ్డల పెండ్లిలకు తులం బంగారం బాకీ, వృద్ధులకు బీడీ కార్మికులకు పెన్షన్ నెలకు 4000 రూపాయలు హామీ 33 నెలలకు ఒక్కొక్కరికి 66 వేలు బాకీ ,విద్యార్థినులకు స్కూటీ బాకీ, దివ్యాంగుల పెన్షన్ నెలకు ఒక్కొక్కరికి 6000 హామీ 33 నెలలకు 66000 బాకీ ,ఫీజు రియంబర్స్మెంట్ విద్యార్థుల ఫీజు బకాయిలు ఒక్కొక్కరికి 12000 బాకీ, ఇవి అన్ని ఇవ్వకుండా వెయ్యి రోజుల పాలన అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అని అన్నారు.తదనంతరం ధర్మసాగర్ మండలాల గ్రామ సర్పంచులు మాట్లాడుతూ, తెలంగాణలో ప్రజలందరూ సుఖంగా జీవిస్తాలేరని ఇప్పటికైనా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మాజీ కోఆప్షన్ నెంబర్ జుబేదా బేగంలాల్, ధర్మసాగర్ మండలాల బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, బిఆర్ఎస్ పార్టీ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు, ప్రస్తుత సర్పంచులు, మాజీ సర్పంచ్లు, వార్డు మెంబర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదలకు అండగా బుడ్డ స్వర్ణలత బాగ్యరాజు



**సెప్టెంబర్ (సీ కే న్యూస్) చేగుంట** :పేదలకు ఆశ జ్యోతి బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ సేవల మానవత్వపు చిరునామాగా నిలుస్తున్న యువనేత

చేగుంట మండల వ్యాప్తంగా అపన్నహస్తంయువతకు ఆదర్శం-రేపటి ఆశాకిరణం దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామానికి చెందిన నిరుపేద మహిళ జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో స్కావెంజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మతి భీమని లక్ష్మి కీర్తిశేషులు నరసింహులు కనిష్ట పుత్రిక కుమారి తేజ వివాహము నిశ్చయమైనది , గ్రామ ప్రజల ఆశీర్వాదంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొన్న చందాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ శ్రీమతి శ్రీ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ వారి కుమారి తేజ వివాహమునకు 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, గ్రామంలో శుభ అశుభ కార్యక్రమాలలో తన వంతు ఆర్థిక సహాయం ఎల్లవేళలా లా ఉంటుందని తన గ్రామం రుణం తీర్చుకునే అవకాశం ఎప్పుడు వచ్చినా వినియోగించుకొని అందరికీ బాసటగా ఉంటానని వారి సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు, ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీటీసీ ఎర్రబాలమల్లు మాజీ కో ఆప్షన్ లావణ్య, ఎర్ర దుర్గయ్య, కుంటెల్లి నరసింహులు ,మరియు గ్రామస్తులు ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలనపై బీఆర్ఎస్ పోరుబాట

**సికె.న్యూస్. ఇచ్చోడా:**ఇచ్చోడ విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి..
వంటా వార్పుతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నిరసన
రైతులతో కలిసి ఉరి తాడుతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినూత్న నిరసన



కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆధ్వర్యంలో ఇచ్చోడ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం సబ్‌స్టేషన్ ఎదుట వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ వైఖరిపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మోటర్లకు మీటర్లు పెడితే రైతులకు మిగిలేది ఉరే అంటూ రైతులతో కలిసి ఉరి తాళ్లతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినూత్న రీతిలో నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ సరఫరాలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు రైతులను కరెంట్ కోతలతో ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తోందని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు.

## నాగులవంచ హాస్టల్ విద్యార్థులకు క్రియాయోగ, మెడిటేషన్ శిక్షణ




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ, సెప్టెంబర్ 4: నాగులవంచలోని షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు క్రియాయోగ, మెడిటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్య బాలాజీ సుష్మన క్రియాయోగ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్రీమతి డి. నవీన విద్యార్థులకు యోగముద్ర, ఓంకారం, శ్వాసాభ్యాసం, త్రినేత్రం తదితర యోగా, ధ్యాన ప్రక్రియలను నేర్పించారు. వీటిని ప్రతిరోజూ సాధన చేయడం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు ఆరోగ్యం మెరుగుపడి, చదువులో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని వివరించారు.

ఈ సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. తమ వసతి గృహంలోని విద్యార్థులకు ఉచిత క్రియాయోగ, మెడిటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని ప్రతిరోజూ యోగా, ధ్యానం సాధన చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది దిలీప్, మహేందర్, వినోద్‌తో పాటు క్రియాయోగ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కోటి నాటికి ఉత్తర ద్వార పనులు పూర్తి చేయాలి.



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04,** భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేసి, డిసెంబరులో జరిగే ముక్కోటి ఉత్సవాల నాటికి ఉత్తర ద్వార అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వచ్చే ఏడాది శ్రీరామనవమి నాటికి ఆలయ పరిసరాల్లోని అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని సూచించారు.

భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ తో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేదాశీర్వచనం అందించగా.. అర్చకులు తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

అనంతరం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను మంత్రి పరిశీలించారు. చిత్రకూట మండపం, గోశాల, అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాలయ మార్గం, ఉత్తర ద్వార దర్శనం, మాడవీధులు, ఆలయ పరిసరాల్లో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్టర్లు పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.

**పుష్కరాల నాటికి ఘాట్ల పనులు పూర్తి**

2027 జూన్--జులైలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారంభం నాటికి గోదావరి పరివాహక ప్రాంతంలోని ఘాట్లు, ఇతర అభివృద్ధి నిర్మాణ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఆలయ పరిసరాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.276 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నిర్మాణాల్లో నాణ్యతా లోపాలకు తావులేకుండా, దశాబ్దాల పాటు మన్నికగా ఉండేలా పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.

'దక్షిణ అయోధ్య'గా పేరుగాంచిన భద్రాచలం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. ఈ ఏడాది శ్రీరామనవమి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ రాహుల్, ఆలయ ఈఓ దామోదర్, తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ఆలయ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేసిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు :-



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం బస్వపురం గ్రామంలో అరవపల్లి నాగేశ్వరరావు యశోద దంపతుల ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నేబోయిన గోపి యాదవ్

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లులిభట్టిలివిక్రమార్క కృషితో అనేకమంది పేదలకు సొంత గృహాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లభించిందని ఆయన అన్నారు

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కల గోపాలరావు సయ్యద్ ఉస్మాన్ కుక్కల వెంకటేశ్వర్లు, సోమ సత్యనారాయణ, కుక్కల నాగేశ్వరరావు, సయ్యద్ షాజహాన్ కన్నెబోయిన పాండురంగారావు, అర్వపల్లి నరసింహారావు, కుక్కల నాగరాజు, కుక్కల కోటేశ్వరరావు, రామ్మూర్తి, వంగూరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల కాంగ్రెస్ పాలన.. ప్రజలకు మిగిలింది నిరాశే!

**హామీల అమలులో విఫలం.. మహిళలు, రైతులు, పేదల సమస్యలపై నిర్లక్ష్యం**

**ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలే కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారు: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**సి కే న్యూస్ షాద్ నగర్ :సెప్టెంబర్ 4:**షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ విమర్శించారు. నందిగామ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వంటా వార్పు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు, వికలాంగుల పెన్షన్ల పెంపు, కేసీఆర్ కిట్ పథకం, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకంలో తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని అన్నారు.

మహిళలు, రైతులు, వికలాంగులు, పేదల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని విమర్శించారు.ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అలాగే మాజీ మార్కెట్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ పీఏసీఎస్ చైర్మన్లు, మాజీ గ్రంథాలయ చైర్మన్లు, బీఆర్ఎస్ మండల, గ్రామ, మున్సిపాలిటీ, వార్డు అధ్యక్షులు, ప్రస్తుత--మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ యువత, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై పెనుబల్లిలో బీఆర్ఎస్ సమరశంఖం

**మహిళలతో భారీ ర్యాలీ.. వంటా వార్పుతో నిరసన**

సి కె న్యూస్ ప్రతినిది

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయినా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్రంగా మోసం చేస్తోందని సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర వెంకట వీరయ్య తీవ్రస్థాయిలో విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపట్టిన "1000 రోజుల కాంగ్రెస్ పాలన వైఫల్యాలపై పోరుబాట" కార్యక్రమంలో భాగంగా పెనుబల్లి మండల కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. సండ్ర వెంకట వీరయ్య నాయకత్వంలో పెనుబల్లి గెస్ట్‌హౌస్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వేలాది మంది మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో పెనుబల్లి వీధులన్నీ గులాబీమయంగా మారాయి.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రహదారిపై వంటా వార్పు నిర్వహించి ప్రభుత్వానికి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ.. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు గడిచినా ఆ హామీలను అమలు చేయలేదు" అని మండిపడ్డారు. విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద తులం బంగారం, అర్హులందరికీ ఇళ్లు, పెన్షన్ల పెంపు వంటి హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.



"బీఆర్ఎస్ ప్రజల్లోకి వచ్చి పోరాటం ప్రారంభిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి మహిళలు, ప్రజల సంక్షేమం గుర్తుకు వస్తోంది" అని సండ్ర ఎద్దేవా చేశారు. పెనుబల్లిలో బీఆర్ఎస్ వంటా వార్పు కార్యక్రమానికి పిలుపునిచ్చిన వెంటనే కాంగ్రెస్ నాయకులు హడావుడిగా చీరల పంపిణీకి తెరలేపడం ఇందుకు నిదర్శనమన్నారు.

పాలనపై దృష్టి పెట్టకుండా ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం సరికాదని సండ్ర అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని, ప్రతిపక్షాలపై నిందలు వేయడం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం కావని హితవు పలికారు.

6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని సండ్ర వెంకట వీరయ్య స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు.

పెనుబల్లి వేదికగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ గళాన్ని బలంగా వినిపించడం పట్ల సండ్ర వెంకట వీరయ్య హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఎంబిబిఎస్ నందు సీటు సాధించిన పూజితకు అభినందనలు తెలియజేసిన మధిర టౌన్ సిఐ రమేష్




మధిర సెప్టెంబర్ 04 (సికె న్యూస్)ప్రతినిధి. మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు కార్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న మడుపల్లి వాసి పి మురళి పెద్ద కుమార్తె సిద్దిపేట మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ నందు సీటు సాధించిన సందర్భంగా మధిర టౌన్ సిఐ రమేష్, ఎస్సై కిషోర్ అభినందనలు తెలియజేశారు. కృషి పట్టుదలతో అతి సామాన్య కుటుంబం నుండి ఎంబిబిఎస్ నందు సీటు సాధించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మునుముందు కూడా అనేక విజయాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండి కన్నవారికి ఉన్న ఊరికి మంచి పేరు తీసుకొని రావాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి.



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 04,, ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలంలో నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా మండల పార్టీ నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. కల్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి, ఇప్పుడు పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500, విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని విమర్శించారు. హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రబోధ్‌కుమార్, కొల్లం జయప్రేమ్‌కుమార్, రేపాక పూర్ణచంద్రరావు, కావూరు గోపి, అయినాల రామకృష్ణ, గోసుల శ్రీనివాస్, ఎండి ముంతాజ్, తెల్లం కామేశ్వరి, కనితి రాధ, మీడియం నాగమణి, ఏలూరి ప్రియాంక, ఏనిక శిరీష, బోడామణి, సుశీలమ్మ, సలోమి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకువివరిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోతుసందీప్ నాయక్

గరేడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి హుజూర్నగర్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు సారథ్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరిస్తూ 420 డిక్లరేషన్ హామీలను ప్రజలకు వివరించారు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి గాలికి వదిలేసారని మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సందీప్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష తో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి కనీసం కల్యాణ లక్ష్మి పథకాన్ని తీసేసిందని ఎకరాకు 6000 రూపాయలు ఇస్తామని వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 ఇస్తామని మహిళలకు 2500 ఇస్తామని కెసిఆర్ ప్రభుత్వంలో రైతు బీమా పథకం కింద సాధారణ రైతు చనిపోతూ వారం రోజుల్లో 5 లక్షల రూపాయలు చెక్కు ఇంటికి వచ్చేదని ఈ పథకం కూడా తీసివేశారని అన్నారుచెప్పి మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెప్పాలని వారు అన్నారు నాగార్జునసాగర్ లో 535అడుగులు నీరు ఉన్నా కూడా ఎడమ కాలువ కింద రైతులకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని హుజూర్నగర్ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ ప్రాంత రైతాంగం మీద చిత్తశుద్ధి ఉంటే కచ్చితంగా మీరు ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని సాగర్ ఎడమ కాలువ కింద నీరు పూర్తిస్థాయిలో వరి పంట సాగు కొరకువిడుదల చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ నాయక్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్రామ్ నాయక్ సర్దార్ నాయక్ లింగా నాయక్ నంద నాయక్ కిషన్ నాయక్ నాగేశ్వరరావు మహిళలు ఈరోలి పరేంగన్ దాని చిన్ని వాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన... ప్రజలకు నిరాశే మిగిలింది



- హామీలకు కాలం చెల్లింది.. ప్రజలకు సమాధానం చెప్పాలి
- మహిళలు, వృద్ధులు, పేదలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం
- ప్రజా సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్తారు
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- కాంగ్రెస్ వైఫల్యాలపై వంటా వార్పుతో బీఆర్ఎస్ నిరసన
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో నందిగామ మండల కేంద్రంలో నియోజకవర్గ స్థాయి కార్యక్రమం

షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 04: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మహిళలు, రైతులు, వికలాంగులు, పేదల సమస్యలను పట్టించుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని ఆయన విమర్శించారు. నందిగామ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వంటా వార్పు కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు, వికలాంగుల పెన్షన్ల పెంపు, కేసీఆర్ కిట్ పథకం అమలు, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకంలో తులం బంగారం వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, రవీందర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబల్ నాయక్, మాజీ స్త్రీ, శిశు సంక్షేమ కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్ రెడ్డి తదితరులు, అలాగే మాజీ మార్కెట్ చైర్మన్లు,మాజీ మున్సిపల్ చైర్మన్లు,మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు,మాజీ పీఏసీఎస్ చైర్మన్లు,మాజీ గ్రంథాలయ చైర్మన్లు,మాజీ వైస్ చైర్మన్లు,మాజీ వైస్ ఎంపీపీలు, బీఆర్ఎస్ మండల,గ్రామ, మున్సిపాలిటీ,వార్డు అధ్యక్షులు,ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ యువత, అనుబంధ విభాగాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివాదరహిత భూ రికార్డులే లక్ష్యం

ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ-సర్వే: మంత్రి పొంగులేటి.



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04, ప్రజలకు వివాదరహిత భూ రికార్డులు అందించడంతో పాటు భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, సర్వే, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రవ్యాప్తంగా భూ రీ-సర్వేకు శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు. తొలి విడతలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి నవంబరు 2026 నాటికి రీ-సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సర్వే నిర్వహించి ప్రతి రైతుకు జియో కోఆర్డినేట్లతో కూడిన భూమి మ్యాప్ అందించనున్నట్లు తెలిపారు.

తెలంగాణలో సుమారు 125 ఏళ్ల క్రితం సర్వే జరిగిందని, ప్రస్తుత రీ-సర్వే ద్వారా దాదాపు అన్ని భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో ఇప్పటికే 25 శాతం వరకు రీ-సర్వే వివిధ దశల్లో ఉందని చెప్పారు.

రీ-సర్వేను వేగవంతం చేసేందుకు ఇప్పటికే 950 సర్వే యంత్రాలు కొనుగోలు చేశామని, మరో 800 యంత్రాలు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్లపై ప్రత్యేక దృష్టి

తొలి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లలో వివిధ కారణాలతో నిలిచిపోయిన నిర్మాణాలను గుర్తించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

నిర్లక్ష్యంపై చర్యలు

ప్రజలకు సేవలందించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులను ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేశారు. సక్రమంగా పనిచేయని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

ధరణికి బదులుగా ప్రజలకు మేలు చేసేందుకు తీసుకొచ్చిన భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. చట్టం ద్వారా కింది స్థాయి అధికారులకు అధికారాలు వికేంద్రీకరించినప్పటికీ కొందరి నిర్లక్ష్యం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదన్నారు.

ఇప్పటికే నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల్లో సమీక్షలు పూర్తయ్యాయని తెలిపారు. అనంతరం క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి సమస్యలను స్వయంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

## బజార్ హత్నూర్ మండల కేంద్రంలో 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు



సికె.న్యూస్. బజార్హత్నూర్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బైక్ ర్యాలీ

బజార్ హత్నూర్: ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల ప్రజా పాలన సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లికళ్లెం విట్టల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా బజార్ హత్నూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేసీఆర్, కేటీఆర్ రాష్ట్రాన్ని పాలించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని డా. నరేష్ జాదవ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, ఆదిలాబాద్ గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, మాజీ అధ్యక్షులు జల్కే పాండురంగ్, మాజీ జడ్పీటీసీ మునేశ్వర్ నారాయణ, బోథ్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ, సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆసిఫ్ ఖాన్, గుడిహత్నూర్ మండల అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, గుడిహత్నూర్ మాజీ మండల అధ్యక్షులు అంకత్ రవి, మాజీ నెఫ్ట్ డైరెక్టర్ భూమయ్య, సర్పంచ్‌లు యల కృష్ణారెడ్డి, ఎండీ రాజ్జాక్, ఎంపీ ప్రెసిడెంట్ రాథోడ్ రమేష్, మండల కార్యదర్శులు నైతం రమేష్, జాదవ్ గణేష్, మార్చెంట్ మెంబర్ మల్లెపూల విజయ్, డీసీసీ జనరల్ సెక్రటరీ లోలపు పోశెట్టి, బొమ్మెట నారాయణ, పోరెడ్డి నారాయణ, లక్ష్మారెడ్డి, కిషన్, ఈర్ల శివుడు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలపై ఆంజనేయ స్వామివారి ఆశీస్సులు ఉండాలి

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- కాలనీ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం
- పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- ఆలయ అభివృద్ధి రూ.50000 విరాళం అందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం మెల్లగూడ గ్రామపంచాయతీలోని కాలనీ తండాలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి తన వంతుగా రూపాయలు 50,000 విరాళం అందించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందిరి పై ఆంజజనేయ స్వామి వారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరి ఇంట ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు నిండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెల్లగూడ సర్పంచ్ మంగ రవి నాయక్,కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,మెల్లగూడ ఉపసర్పంచ్ పాత్లావత్ రాజు నాయక్,నాయకులు మహిపాల్ గౌడ్,రాముకానాయక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీ ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా మీట్కరే రాజేశ్వర్



**సికె.న్యూస్.బోథ్**ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీ ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శిగా మిటికరే రాజేశ్వర్ నియామకమయ్యారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా ఓబీసీ కార్యదర్శిగా నియమక పత్రాన్ని పార్లమెంట్ సభ్యులు జి నగేష్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ బిజెపి రాష్ట్ర కమిటీ సభ్యులు అశోక్ ముస్తాపురై బిజెపి జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం జిల్లా ఓబీసీ అధ్యక్షులు సంతోష్ రాష్ట్ర కమిటీ మెంబర్ తాటి పెల్లి రాజు ఆలియాస్ గంగాధర్ రావు రైల్వే బోర్డు మాజీ అధ్యక్షులు రమణ చేతుల మీదుగా బిజెపి జిల్లా పార్టీ ఓబిసి మోర్చా కార్యదర్శిగా మీటికరే రాజేశ్వర్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా విట్కరే రాజేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా పదవి అప్పగించిన ఎంపీ ఎమ్మెల్యే రాష్ట్రస్థాయి నాయకులకు జిల్లా అధ్యక్షులకు బిజెపి జిల్లా స్థాయి నాయకులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిజెపి పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి పార్టీ ఓ బి సి బలోపేతానికి నిరంతరం కృషి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లాస్థాయి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గంలోని పలు మండలాల బిజెపి అధ్యక్షులు కన్వీనర్లు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రాజేశ్వర్ సోనాల మండలంలోని కోట కె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీగా సర్పంచ్ గ రాజకీయంలో సుమారు 30 సంవత్సరాల అనుభవం ఉన్న వ్యక్తి ఎంపీ నగేష్ కు నమ్మిన బంటుగా పార్టీ విధేయతకు కట్టుబడి ఉండడంతో ఆయనకు బిజెపి పార్టీ ఓబిసి మోర్చా కార్యదర్శిగా నియమించడం జరిగింది

## హైవే రోడ్డు పనులపై స్పందించకపోతే హైవే దిగ్బంధం చేస్తా - బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కుప్టి హైవే ను పరిశీలించిన ఎమ్మెల్యే



**సికె.న్యూస్. నేరడిగొండ** నెరడిగొండ మండలంలోని కుప్టి హైవే (చీఎ44) ను శుక్రవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పరిశీలించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశంలోనే పెద్ద రోడ్డు గా ఉన్న ఈ రోడ్డు కు కుప్టి వద్ద గుంతలు పడటం వాటిని ఎన్ని రోజులైనా పట్టించుకోకపోవడం సరికాదని హైవే అధికారులపై ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మండిపడ్డారు. ప్రధాన జాతీయ రోడ్డుపై లక్షలాది వాహనాలు తిరిగే సందర్భంలో ఇలా బిడ్జిపై సింగిల్ వే చేయడం రోడ్డు ప్రమాదాలకు గురి అని అన్నారు. ఇలా సింగిల్ వే తో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మండిపడ్డారు. ప్రజల ప్రాణాల కంటే తనకు ఏది ఎక్కువకాదని, రానున్న అసెంబ్లీలో సైతం దీని గురించి ప్రస్తావిస్తానన్నారు. సమాధానం రాకపోయినా, అధికారులు పనులు పూర్తి చేయకపోయినా హైవే దిగ్బంధం చేస్తానని హెచ్చరించారు.

# అభివృద్ధిపై చర్చకు సిద్ధం: కాంగ్రెస్.

**మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశం మేరకు .

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్, పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకిరాములు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం భువనగిరి నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి మాయమాటలతో పదేళ్లు కాలయాపన చేసిందని విమర్శించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో ఎమ్మెల్యే కుంభం అనిల్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

టీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగా మాట్లాడటం సరికాదని, దమ్ముంటే మండల కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి తాము చేసిన పనులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై చర్చకు రావాలని సవాల్ చేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో భక్తి గీతాలే ప్రసారం చేయాలి.

**డీజేలు నిషేధించాలి: పురోహితులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు.**



**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04,** సనాతన హిందూ ధర్మాన్ని అనుసరించే హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే వినాయక చవితి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక వాతావరణాన్ని కాపాడాలని పురోహితులు పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు కోరారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో సినిమా, వికృతమైన పాటలకు బదులుగా భక్తి గీతాలు, పురాణ ప్రవచనాలు మాత్రమే ప్రసారం చేయాలని సూచించారు. పూజా కార్యక్రమాలు పూర్తయిన అనంతరం మైకులు, సౌండ్ బాక్సులను తక్కువ శబ్దంతో వినియోగిస్తూ భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు.

అలాగే గణేష్ నిమజ్జనం ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ను నిషేధించాలని అధికారులను కోరారు. భజనలు, కోలాటాలు, సంప్రదాయ నృత్యాలతో నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించి భక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు రాబోయే తరాలకు మంచి సందేశాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

## జయకృష్ణ ముకుందా మురారి" అంటూ భక్తి పారవశ్యంలో స్వామి వివేకానంద పాఠశాల




- స్వామి వివేకానంద పాఠశాలలో నేత్రపర్వంగా కృష్ణాష్టమి వేడుకలు
- కృష్ణుడి వేషధారణలో అలరించిన చిన్నారులు.. ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , సెప్టెంబర్ 4:** శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. విద్యార్థులు శ్రీకృష్ణుడు,రాధ, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. హిందూ సాంప్రదాయం ప్రకారం శ్రావణ మాసం కృష్ణపక్షం అష్టమి తిథి,రోహిణి నక్షత్రంలో అర్ధరాత్రి సమయంలో దేవకీ, వసుదేవులకు శ్రీకృష్ణుడు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. శ్రీకృష్ణుని జన్మదినాన్ని కృష్ణాష్టమి, గోకులాష్టమి పేర్లతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ పర్వదినం సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, రాధ వేషధారణలో సందడి చేయడం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, శ్రీకృష్ణుడి జీవిత విశేషాలను ప్రతిబింబించే ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల చక్కటి ప్రదర్శనలను చూసి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పి.జయంతి మాట్లాడుతూ....శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు,ఆధ్యాత్మిక విలువలపై అవగాహన కల్పించేందుకు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్నారులు శ్రీకృష్ణుడు,రాధ వేషధారణలో పాల్గొనడం, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడి ఆదర్శాలను విద్యార్థులు జీవితంలో ఆచరిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ కె.కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు ద్యావరి అశోక్, సునీత, నిర్మల, కల్పన, నరేష్ రెడ్డి, అంజలి, పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**సికె.న్యూస్.ఆదిలాబాద్**
పల్లకి ఎత్తుకొని ఊరేగింపులో ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి మండలం పొన్నారి గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, న్యాయం, సత్యం, కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు ప్రపంచానికి అందించిన సందేశం నేటి సమాజానికి కూడా ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీకృష్ణుడిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామంలో భక్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్పై కత్తితో హత్యాయత్నం



**సి కే న్యూస్,తొర్రూరు** : కుటుంబ కలహంపై వచ్చిన ఫిర్యాదుకు స్పందించి అక్కడికి వెళ్లిన బ్లూకోల్ట్ కానిస్టేబుల్పై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన తొర్రూరు పట్టణంలోని 14వ వార్డులో చోటుచేసుకుంది.

భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతోందంటూ డయల్-112కు సమాచారం అందడంతో బ్లూకోల్ట్ కానిస్టేబుల్ జాటోత్ రామచంద్రు అక్కడికి చేరుకున్నారు. గొడవను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్న సమయంలో కోటేశ్వరరావు కానిస్టేబుల్ను అసభ్య పదజాలంతో దూషిస్తూ కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో రామచంద్రు ఎడమ చంక భాగంలో తీవ్ర రక్తగాయమైంది. వెంటనే ఆయనను తొర్రూరులోని సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గాయానికి వైద్యులు ఆరు కుట్లు వేశారు.

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు కోటేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తదుపరి చర్యల నిమిత్తం తొర్రూరు కోర్టులో హాజరుపరిచి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు.

## చింతకానిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- పాల్గొన్న సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు
- ఉట్టి కొట్టే కార్యక్రమం లో పాల్గొన్న యువకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామం లో రామాలయం గుడి దగ్గర చెన్నకేశవ దేవస్థానం ఆధ్వర్యంలో ఘనంగా గా ఉట్టికొట్టే కార్యక్రమం ఘనంగా గా నిర్వహించారు. ముందుగా రామాలయం లో పూజలు నిర్వహించి కార్యక్రమం ను కిలారు మనోహర్ బాబు, యండపల్లి శ్రీనివాస రావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు,

ఈ కార్యక్రమం లో యువకులు ఉత్సాహం గా పాల్గొన్నారు ఉట్టికోట్టి గెలిచినా వారికీ బహుమతులు అందచేశారు.

ఈ కార్యక్రమం లో ఫణిహార శ్రీనివాసచార్యులు, గోపి కృష్ణ చార్యులు, నాయకులు కోలా నాగేశ్వరావు,కిలారు, లగడపాటి బాబురావు, జోగారావు ,నారపోగు రామకృష్ణ, నాగార్జున, వెంకటేశ్వర్లు యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## కారోబార్‌పై దాడి.. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

- కులం పేరుతో దూషించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ డిమాండ్



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి , సెప్టెంబర్ 4** పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కారోబార్ శ్రీనివాస్ మాదిగపై కులం పేరుతో దూషించి దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురువారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కొండాపూర్ గ్రామ కారోబార్ శ్రీనివాస్ తన విధుల్లో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలకు సంబంధించి నోటీసులు జారీ చేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆయనపై దాడికి పాల్పడి, కులం పేరుతో దూషించినట్లు తెలిపారు.ఈ ఘటనపై బాధితుడు పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య**

శుక్రవారం ఉదయం తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, స్థానిక ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ సంఘటనకు సంబంధించిన వివరాలను పరిశీలించి, ఘటన స్థలంలో సాక్ష్యాలను సేకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘటన స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు.

విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేయడం, కులం పేరుతో దూషించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని మల్లికార్జున్ మాదిగ అన్నారు. బాధితుడు శ్రీనివాస్‌కు న్యాయం జరిగేలా పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి**

కుల వివక్షకు తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.బాధితుడికి, ఆయన కుటుంబానికి భద్రత కల్పించాలని కోరారు.కేసు దర్యాప్తును వేగవంతం చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుట్టకింది రవికుమార్ మాదిగ, చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ, పెద్దేముల్ మండల నాయకులు భరత్ మాదిగ, తాండూరు మండల ఉపాధ్యక్షుడు వెంకట్ మాదిగ, కొండాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కోడి అశోక్ మాదిగ, గ్రామ కమిటీ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కిలారు జగన్ మోహన్ రావు సరోజినీ దంపతులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని గ్రామానికి చెందిన పొనుగోటి శ్రీను, భాగ్యమ్మ దంపతుల కుమారుడు వివాహ వేడుక ఘనంగా కోదుమూరు జ్యోతి ఫంక్షన్ హాలో లో జరిగింది.ఈ వివాహ వేడుక కిలారు జగన్మోహన్రావు కుటుంబం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతుల సుఖసంతోషాలతో ఆయురారోగ్యంలతో జివించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతకానీ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, కిలారు వేణు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

- షాద్‌నగర్‌లో చోరీ కేసును ఛేదించిన పోలీసులు..
- ఐఫోన్, ఆపిల్ వాచ్ స్వాధీనం



**షాద్నగర్ నియోజకవర్గం సి కె న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 04:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో రాత్రి పూట ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని షాద్ నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును పోలీసులు ఛేదించారు.

పట్టణ సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. కేశంపేట మండలానికి చెందిన ఓ వ్యక్తి తన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. ఆ సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. ఇంట్లోని వస్తువులతో పాటు ఒక ఐఫోన్, ఒక ఆపిల్ వాచ్, రూ.20 వేల నగదును అపహరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టెక్నికల్ ఆధారాలతో దర్యాప్తు చేసిన పోలీసులు రోహిత్ కుమార్ (23)ను నిందితుడిగా గుర్తించి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి ఒక ఐఫోన్, ఒక ఆపిల్ వాచ్, రూ.20 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బిహార్ రాష్ట్రానికి చెందినవాడిగా, ప్రస్తుతం కొత్తూరు ప్రాంతంలో నివసిస్తూ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసు దర్యాప్తులో షాద్‌నగర్ డీసీపీ సీ. సిరీష, ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పోలీసు అధికారులు, క్రైమ్ టీమ్, సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలను ఉపయోగించినట్లు వెల్లడించారు

# దళిత కారోబార్‌పై దాడిచేసిన నిందితులను అరెస్ట్ చేయాలి

- కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- బాధిత కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలి: కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య



**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి ,సెప్టెంబర్ 4:** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కారోబార్‌గా విధులు నిర్వహిస్తున్న దళిత సామాజిక వర్గానికి చెందిన శ్రీనివాస్‌పై జరిగిన దాడి, కులం పేరుతో దూషించిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య అన్నారు. ఘటనకు బాధ్యులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో తన విధులను నిర్వహిస్తున్న శ్రీనివాస్‌పై భౌతిక దాడికి పాల్పడటంతో పాటు కులం పేరుతో అవమానకరంగా, అసభ్యకర పదజాలంతో దూషించినట్లు ఆరోపించారు. ఒక దళిత ఉద్యోగిపై జరిగిన ఈ ఘటనను కేవలం వ్యక్తిగత దాడిగా చూడకుండా, దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా పరిగణించాలని కోరారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి**

శ్రీనివాస్‌పై దాడి, కుల దూషణలకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీలో చట్టబద్ధమైన బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఉద్యోగిపై దాడి చేసిన ఘటనపై విచారణను వేగవంతం చేసి, నిందితులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి**

దాడికి గురైన శ్రీనివాస్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు తగిన పోలీసు రక్షణ కల్పించాలని ఉప్పలి మల్కయ్య కోరారు. ఘటనపై డివిజన్, జిల్లా స్థాయి పోలీసు అధికారులు, సబ్ కలెక్టర్, కలెక్టర్ తక్షణమే స్పందించి బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే కేవీపీఎస్‌తో పాటు దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఉప్పలి మల్కయ్య హెచ్చరించారు. దళితులపై కుల వివక్ష, దాడులను అరికట్టేందుకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## మురళీ మాధవుడిగా మురిసిన కాశిరెడ్డి క్రియాంశ్ రెడ్డి

**చిన్నారుల కృష్ణాష్టమి వేడుకలు.. అలరించిన గోపికల వేషధారణలు**

**సికే న్యూస్ పెద్దేముల్ ప్రతినిధి, సెప్టెంబర్ 4:** నల్లని వాడు.. అల్లరివాడు.. గోపికాలోలుడు.. యశోదా తనయుడు.. దేవకీ వసుదేవుల కుమారుడు.. యోగీశ్వరుడిగా భక్తుల హృదయాల్లో కొలువైన శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలు పెద్దేముల్ మండల కేంద్రంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేస్తూ భక్తులను ఆకట్టుకున్నారు.వివిధ పాఠశాలలు, కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికలతో పాటు దశావతారాల వేషధారణలో మెరిశారు.సాంప్రదాయ దుస్తులు, ముత్యాల హారాలు, బంగారు ఆభరణాలు, నెమలిపింఛాలు, ఉంగరాలతో చిన్నారులను అందంగా అలంకరించడంతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది.చిన్నారుల తల్లిదండ్రులు, బంధువులు తమ పిల్లలను చూసి మురిసిపోయారు.

ఈ సందర్భంగా కాశిరెడ్డి క్రియాంశ్ రెడ్డి శ్రీకృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు.నల్లని వర్ణం, నెమలిపింఛం, ముత్యాల హారం,సాంప్రదాయ ఆభరణాలతో కృష్ణుడి రూపంలో దర్శనమిస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు.చిన్నారి కృష్ణుడి వేషధారణను చూసిన తల్లిదండ్రులు, బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.



**కన్నుల పండువగా ఉట్టి కొట్టే కార్యక్రమం**

వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమం చిన్నారులు, భక్తుల్లో ఉత్సాహాన్ని నింపింది. కృష్ణుడి బాల్య లీలలను గుర్తు చేసేలా నిర్వహించిన ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. చిన్నారులు కోలాటాలు, నృత్యాలు, పాటలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి చేశారు.

**బాల్యంలోనే సంస్కృతి పరిచయం**

భారతీయ పండుగలు,సాంప్రదాయాలు, సంస్కృతిని బాలబాలికలకు చిన్ననాటి నుంచే పరిచయం చేయడం ద్వారా వాటిని భావితరాలకు వారసత్వ సంపదగా అందించవచ్చని విద్యావేత్తలు, పండితులు, సాధుజనులు, భక్త బృందాలు పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు పిల్లల్లో ఆధ్యాత్మికతతో పాటు మన సంస్కృతి,సాంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.వేడుకల సందర్భంగా చిన్నారులకు తల్లిదండ్రులు కుంకుమ, గంధం తిలకాలు దిద్ది ఆశీర్వదించారు.చిన్నారుల కృష్ణలీలలు, గోపికల వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలతో మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది.

## శనివారం ఉదయం 11 గంటలకు భారీ బైక్ ర్యాలీ

**సికె.న్యూస్.ఆదిలాబాద్**



ఆదిలాబాద్ జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలకు,కాంగ్రెస్ మండల అధ్యక్షులకు, జిల్లా కార్యవర్గ సభ్యులకు, అనుబంధ సంఘాల నాయకులకు,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తలకు మనవి.

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి గౌ శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1,000 రోజుల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.

ఈ సంబరాల కార్యక్రమంలో భాగంగా 05-09-2026 శనివారం ఉదయం 11:00 గంటలకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. ఈ బైక్ ర్యాలీ ఆదిలాబాద్ పట్టణమ్ లోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి పట్టణం లోని అంబేద్కర్ చౌక్ వరకు కొనసాగుతుంది.

ఈ బైక్ ర్యాలీలో బోత్ మరియు ఆదిలాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి మండలం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఆత్మ చైర్మన్లు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు ప్రతి ఒక్కరు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి

కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేయగలరు.

ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

## వరిగుంతంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కృష్ణుడి వేషధారణలో చిన్నారులు.. గోపికల కోలాటాలతో సందడి**

**సి కె న్యూస్, మెదక్ జిల్లా, కొల్చారం:**

మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను గ్రామస్తులు ఘనంగాశ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు

ఘన ఏర్పాట్లు

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక వేడుకలకు 8 ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలమాలలు, రంగురంగుల అలంకరణలతో ముస్తాబు చేస్తున్నారు.

**ధర్మమే జీవన మార్గం ప్రేమే నిజమైన బలం – శ్రీకృష్ణుడు**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేయనున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు, కీర్తనలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రత్యేకంగా చిన్నారుల కోసం శ్రీకృష్ణుడి వేషధారణ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ప్రేమ శాంతి సమానత్వం –శ్రీకృష్ణ సందేశం నిర్వహించారు. శ్రీకృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు.

వేడుకల్లో భాగంగా చిన్నారులు కృష్ణుడి వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గోపికల వేషధారణలో చిన్నారులు కోలాటం ఆడుతూ సందడి చేశారు. ఆటపాటలు, డప్పు చప్పుళ్లు, డీజే పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

చిన్నారుల రంగురంగుల వేషధారణలు, వారి ఆటపాటలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారుల కృష్ణుడి వేషాలు, గోపికల కోలాటాలు అందరినీ మురిపించాయి. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు వేడుకల్లో పాల్గొని కృష్ణాష్టమి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

## 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం పరిధిలో బల్గెర గ్రామానికి చెందిన కె. హుస్సేన్ అహ్మద్ s/0 కే. మౌలాలి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 2లక్ష 50 వేలు రూపాయల ఎల్ఓసి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.

ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ నాయుడు, సిద్ది రామప్ప, ఆలీ, సురేష్ , శ్రీనివాస్ రెడ్డి, సంతోష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం...

- 1000 రోజుల కాంగ్రెస్ విఫల పాలన పై భారీ ర్యాలీ నిర్వహించి,వంట వార్పు చేసి,నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ఈరోజు గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలో 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనలో భాగంగా... ఎన్నికల గ్యారెంటీ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులు, వికలాంగులు,మహిళలకు 2500, కెసిఆర్ కిట్టు,కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్(తుల బంగారం), విద్యార్థులకు స్కూటీలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి నిరసనగా...బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు భారీ ర్యాలీ నిర్వహించి, మల్దకల్ బస్ స్టాండ్ దగ్గర ప్రధాన రహదారిపై వంట వార్పు చేసి,పెద్ద ఎత్తున నిరసన తెలిపి,వికలాంగులు,మహిళలకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.... అంతక ముందు,శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, స్వామివారి ఆశీస్సులను పొందారు....

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు,మహిళలకు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి అని డిమాండ్ చేశారు...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో బీఆర్ఎస్ శ్రేణులు ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు...ప్రతి కాంగ్రెస్ నాయకుడిని హామీల అమలుపై నిలదీసి.. ప్రజలకు రావాల్సిన బాకీని అడిగి వసూలు చేసుకునేలా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు....

పుట్టిన బిడ్డకు అందాల్సిన కేసీఆర్ కిట్ నుంచి విద్యార్థులకు ఫీజు కార్డులు, యువతులకు స్కూటీలు, వివాహమైన మహిళలకు రూ.1.00,116 రూపాయలు అదనంగా తులం బంగారం,ఆసరా పింఛన్లను రూ.4 వేలకు,దివ్యాంగుల పింఛన్లను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందని పేర్కొన్నారు.పుట్టిన బిడ్డ నుంచి పండు వృద్ధుల వరకు.. విద్యార్థుల నుంచి రైతులు, రైతు కూలీలు, ఆటో కార్మికుల వరకు ప్రతి వర్గానికి హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు వాటి అమలును విస్మరించిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన ప్రభుత్వం.. హామీలను పక్కనపెట్టి కాలయాపన చేయడం దారుణమన్నారు...ప్రజలందరికీ అండగా బీఆర్ఎస్ నిలుస్తుందని,ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పందించే వరకు ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు...

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల,జి.రాఘవేంద్ర రెడ్డి,పటేల్ జనార్దన్ రెడ్డి,ప్రతాప్, డి.శేఖర్ నాయుడు,సర్పంచులు సత్యాన్న,సాకి డేవిడ్,భరత్ సింహారెడ్డి, తిరుమలేష్,బాసు గోపాల్,వెంకటేష్ నాయుడు,మధు కుమార్,ఆంజనేయులు, సి.కె.రంగన్న,మాలిక్,రమేష్,నాగరాజు,లక్ష్మారెడ్డి,నాగరాజు,శ్రీను,చంద్రశేఖర్,రాముడు,మల్లికార్జున్,మహేందర్,నరేష్,నరసింహులు,ఓబులేష్,సీనియర్ నాయకులు మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# ప్రియురాలికి ఐఫోన్ గిఫ్ట్ ఇచ్చేందుకు యువకుడి గంజాయి స్మగ్లింగ్



**వైరాసెప్టెంబర్ 04, (సికె న్యూస్)ప్రతినిధి.** వైరా ప్రియురాలికి ఐఫోన్ గిఫ్ట్ ఇచ్చేందుకు యువకుడి గంజాయి స్మగ్లింగ్

తెలంగాణ : గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ప్రేమ జంట మిత్ర చైతన్య(21), హేమలత(20)లను ఖమ్మం జిల్లా వైరా క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఒడిశాలో రూ.16 వేలకు 12 కిలోల గంజాయి కొని, హైదరాబాద్‌లో రూ.6 లక్షలకు విక్రయించేందుకు వెళ్తుండగా పట్టుబడ్డారు. ప్రియురాలి పుట్టినరోజుకు ఐఫోన్ కొనివ్వాలనే ఉద్దేశ్యంతో గంజాయి విక్రయిస్తున్నట్లు చైతన్య ఒప్పుకున్నాడు. గంజాయి విక్రయించిన భగవాన్ హంతాల్, కొనుగోలు చేయాల్సిన శశి, నాగుల పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ (ఎస్ టి యు టి ఎస్) 80వ వసంతాల వైభవోత్సవం గోడపత్రిక పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల**

ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ ఏర్పడి 80 సంవత్సరాలు అయిన సందర్భంగా వసంతోత్సవాలను జరుపుకోవడం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చే స్టేట్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ గోడ పత్రిక ను (పోస్టర్ ను ) ఆవిష్కరించారు. జరిగింది.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

ప్రొఫెసర్ జయశంకర్, కాలోజి నారాయణరావు, మగ్దూం మొయినుద్దీన్,రాఘవాచారి, శ్యాంసుందర్రావు లాంటి మహామహులు పనిచేసిన ఉపాధ్యాయ సంఘం అయిన ఎస్టీయూ, కేవలం ఉపాధ్యాయ సమస్యలే కాకుండా విద్యా వ్యవస్థ అభివృద్ధికి పాటుపడడం అభినందనీయమని అన్నారు.

ఈనెల 27వ తారీఖున నాగోల్, హైదరాబాద్ నందు జరిగే సంఘ 80వ వసంత వేడుకలు ఘనంగా జరగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు జీ. వేణుగోపాల్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్ మురళి , నాయకులు వంట భాస్కర్, కిరణ్, నారాయణ రెడ్డి జిల్లా అధ్యక్షులు పులిపాటి లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యం. డి. యూనుస్ పాష, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు శంకర్ నాయక్, జిల్లా ఆర్థిక కార్యదర్శి విజయభాస్కర్,చెన్నకేశవులు, వెంకటేష్, జయరాజు, శ్రీహరి, కిషోర్ చంద్ర, గౌరీ శంకర్, భీమన్న, అయూబ్,సురేందర్ రావు, నయూమ్, గణేష్ నాయక్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో విజయవంతంగా శతక పద్య పఠన పోటీలు



**మధిర సెప్టెంబర్ 04(సికె న్యూస్) ప్రతినిధి.**

మధిర సుమిత్ర యూత్ అసోసియేషన్ చే, కార్యదర్శి డాక్టర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా, సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో విద్యార్థులకు శ్రీకృష్ణ శతకలి పద్య పఠన పోటీలు" స్థానిక రామాలయం లో నిర్వహించ బడ్డాయి.

60 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారులి

పద్యాలను చూడకుండాలి రాయటం, చదవడంలోలి పోటీపడ్డారు. సీనియర్స్‌లి విభాగంలో ఎం. అలోక్ 8వ తరగతి ఎస్. ఎఫ్. ఎస్‌లి మధిర, రామ తులసి గర్ల్స్ హై స్కూల్ మధిర, పి.రజిత గర్ల్స్ హై స్కూల్ మధిర ప్రధమలి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో, జూనియర్స్ విభాగం లో ఎం.పవిత్ర ఆరోలి తరగతి భాస్కర మెమోరియల్ పాఠశాల విద్యార్థి, సుచరిత మధిరలి జడ్పీ గర్ల్స్ హైస్కూల్, విష్ణు ప్రియ 7వ తరగతి భాస్కర్ స్కూల్ మీనవోలు విద్యార్థులులి ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో, సబ్ జూనియర్ విభాగంలో, భాస్కర్ మెమోరియల్ హై స్కూల్ మీనవోలు, జీవి అకాడమీ రేష్మిక శ్రీనిధి హై స్కూల్ సహస్ర ప్రధమ, ద్వితీయ,లి తృతీయ స్థానాల్లో గెలుపొంది బహుమతులు అందుకున్నారులి.

ఈ కార్యక్రమానికి విశ్రాంత ఎం.పీ.డీ.వో. మాధవరపు నాగేశ్వరరావులి ప్రముఖదాత పుల్లఖండం చంద్రశేఖర్, కోనా గోపి, కోలా కోటేశ్వరరావు (రైల్వే), వంగవేటి రాజశేఖర్ గార్లులి, తదితరులు, కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ సహకరించి బహుమతులు అందజేశారు... విశ్రాంత ప్రిన్సిపాల్ గడ్డమణుగు శ్రీనివాసరావు, మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్ ప్రొఫెసర్ ఇందిర గార్లు న్యాయ నిర్ణేతలుగాలి వ్యవహరించారులి

రామాలయ నిర్వహణ బాధ్యులు వంగవీటి రాజశేఖర్ మరియు కమిటీ సభ్యులు, అయ్యగార్లు కార్యక్రమానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించారు. మధిర బాబ్లా వంటి సమాజసేవకులు, తెలుగు భాషాభిమానులు, పెద్దలు, వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయ మొనర్చారు. భగవత్ ప్రసాద వితరణతో కార్యక్రమం సుసంపన్నం అయినది.

# అక్రమ రేషన్ బియ్యంపై పోలీసుల ఉక్కుపాదం.. 6 క్వింటాళ్లు స్వాధీనం.

**సి కె న్యూస్ ప్రతినిధి మల్దకల్ సెప్టెంబర్ 4:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల పీడీఎస్ రేషన్ బియ్యాన్ని మల్దకల్ పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఉలిగేపల్లి గ్రామానికి చెందిన యెరుకలి పరుశురాముడు (తండ్రి: అంజనేయులు)పై కేసు నమోదు చేశారు.




పోలీసుల వివరాల ప్రకారం.. రేషన్ లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, అధిక ధరకు విక్రయించేందుకు పరుశురాముడు తన ఇంట్లోని బాత్‌రూమ్‌లో రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు తెలిపారు.

శుక్రవారం ఉదయం 5:50 గంటల సమయంలో బ్లూకోల్ట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు తిప్పారెడ్డి (హెచ-1037), సుధాకర్ (హెచ-833) ఇంటిని తనిఖీ చేయగా 14 సంచుల్లో నిల్వ ఉంచిన 6 క్వింటాళ్ల రేషన్ బియ్యం గుర్తించారు. దీంతో బియ్యాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మల్దకల్ పోలీసులు తెలిపారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం చట్టవిరుద్ధమని పోలీసులు హెచ్చరించారు.

# భద్రాద్రిలో వైభవంగా ఉట్ల పండుగ.

**శ్రీకృష్ణ ఆలయంలో నేత్రపర్వంగా వేడుకలు.**

**సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 04:** దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. రామాలయం వీధిలోని శ్రీకృష్ణ ఆలయంలో వార్షిక ఉట్ల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి పుష్పాలు, ఆభరణాలతో అలంకరించారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చనలు నిర్వహించి నవనీతం, తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. భక్తుల భజనలు, సంకీర్తనలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి.

అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామ సర్పంచ్ పూనెం కృష్ణదొర, ఆలయ కమిటీ చైర్మన్ బొల్లి నాగేశ్వరరావు ఉట్టి తాళ్లను పైకీ కిందకీ లాగుతుండగా యువకులు ఉట్టి కొట్టేందుకు పోటీపడ్డారు. రంగు నీళ్లు చల్లుకుంటూ యువకులు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 'గోవిందా.. గోపాలా..' నామస్మరణల మధ్య ఉట్టి కొట్టడంతో వేడుకలు ఘనంగా ముగిశాయి.



అంతకుముందు సీతారామచంద్రస్వామి ప్రధాన ఆలయంలోనూ ఉట్ల పండుగను శాస్త్రోక్తంగా నిర్వహించారు. దర్బారు సేవ అనంతరం స్వామివారిని కృష్ణావతారంలో అలంకరించి ఉయ్యాల సేవ నిర్వహించారు. పాలు, వెన్న, తీపి పిండివంటలను నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీని బహిష్కరించిన బిజ్వారం తిరుమలేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు...



**మల్దకల్ సెప్టెంబర్ 4 :** ఏకపక్షంగా వ్యవహరించిన జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ పై, మందకృష్ణ మాదిగ చర్య తీసుకోవాలి

జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మల్దకల్ మండల కేంద్రంలో నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ, మల్దకల్ మండలం స్వార్థపూరిత నాయకుల మాటలు విని నూతన ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడిగా మల్దకల్ కు చెందిన రమేష్ ను బుర్రి సతీష్ మాదిగ ప్రకటించగా, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా పోటీదారునిగా ఉన్న బిజ్వారం తిరుమలేష్ ప్రశ్నిస్తూ, ఎవరి నిర్ణయం తీసుకోకుండా ఉద్యమ అవగాహన లేని వ్యక్తిని ఏ విధంగా ఎన్నిక చేస్తున్నావ్ అంటూ ప్రశ్నించి ఆయన అనుచరులతో కలిసి పూర్తిస్థాయిలో బహిష్కరించారు.

ఈ సందర్భంగా పోటీదారుడు బిజ్వారం తిరుమలేష్ మాట్లాడుతూ.... ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ గారు కనీసం ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుల నిర్ణయం కూడా తెలుసుకోకుండా మండలంలోని కొందరి స్వార్థపూరిత నాయకుల మాటలు విని ఏకపక్షంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా రమేష్ ని ప్రకటించడం విడ్డూరమని అన్నారు, బిజ్వారం తిరుమలేష్ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 20 సంవత్సరాలకు పైగా పనిచేసిన కానీ ఉద్యమ స్ఫూర్తిని గుర్తించని జిల్లా ఇన్చార్జి బుర్రి సతీష్ మాదిగ గారి వ్యవహారం పట్ల,ఈ మండల కమిటీ ని పూర్తిస్థాయిలో బహిష్కరిస్తున్నామని. నియంతల వ్యవహరిస్తున్న బుర్రి సతీష్ మాదిగపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారు చర్య తీసుకోవాలని బిజ్వారం తిరుమలేష్ కోరారు. బహిష్కరించిన వారిలో ఎమ్మార్పీఎస్ మల్దకల్ మండల మాజీ అధ్యక్షులు మద్దెల బండ లక్ష్మన్న, నీలిపల్లి కిషోర్,పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్, అమరవాయి సోమన్న,ఎల్కూర్ శ్యామ్ రాజ్,అమరవాయి మహేష్, బిజ్వారం కంది కట్టే గోకరన్న, దేవసహాయం,బిజ్వారం డాన్, రాజవర్ధన్,చిన్న,స్వామీదాస్, అమరవాయి అబ్రహం,గోకరన్న తదితరులు ఉన్నారు.




## ఓటీటీకి వచ్చేసిన డీసీ

ఇటీవల దక్షిణాదిలో సూపర్ డూపర్ హిట్టయిన పలు చిత్రాల్లో దర్శకుడు లోకేష్ కనగరాజ్ హీరోగా నటించిన మొదటి చిత్రం డీసీ కూడా ఒకటి. దర్శకుడు అరుణ్ మాదేశ్వరన్ తెరకెక్కించిన ఇంటెన్స్ హై వోల్టేజ్ యాక్షన్ డ్రామా 100 కోట్లకి పైగా వసూళ్లు రాబట్టి అదరగొట్టింది. అయితే సినిమా ఫైనల్‌గా థియేటర్స్ నుంచి ఓటీటీకి వచ్చేసింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సినిమా నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఓటీటీ సంస్థ సన్ నెక్స్ట్ వారే సొంతం చేసుకున్నారు. ఇక అందులో నేటినుంచి సినిమా అందుబాటులోకి వచ్చేసింది. సో ఈ క్రేజీ మ్యూజికల్ యాక్షన్ డ్రామాని చూడాలి అనుకునేవారు డెఫినెట్‌గా ఇప్పుడు ఓటీటీలో చూడొచ్చు. ఇక ఈ సినిమాలో సంజన కృష్ణమూర్తి అలాగే వామికా గబ్బి హీరోయిన్లుగా నటిస్తే.. అనిరుద్ మ్యాడ్ మ్యూజిక్ అందించాడు. ఈ సినిమా అప్పుడు ఎవరైనా మిస్ అయితే మాత్రం ఇప్పుడు ఖచ్చితంగా ఓటీటీలో చూసేయ్యండి.

## ఓటీటీకి.. కొరియన్ కనకరాజు

ఈ ఏడాది మన టాలీవుడ్ హీరోలు చాలామంది సాలిడ్ కంబ్యాక్ ఇచ్చారు. అలా ఇచ్చిన వారిలో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా ఒకరు. మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా రితికా నాయక్ హీరోయిన్‌గా దర్శకుడు మేర్లపాక గాంధీ తెరకెక్కించిన హారర్ కామెడీ డ్రామానే కొరియన్ కనకరాజు. మంచి బజ్ నడుమ వచ్చి ఇది భారీ హిట్ అయ్యింది. ఇక ఫైనల్‌గా థియేటర్స్ నుంచి ఓటీటీలోకి వచ్చేసింది. ఈ సినిమాని దిగ్గజ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఇందులో నేటినుంచి సినిమా అందుబాటులోకి వచ్చేసింది. తెలుగు సహా పాన్ ఇండియా భాషలు మొత్తం కలిపి 5 భాషల్లో సినిమా అందుబాటులోకి వచ్చేసింది. సో అప్పుడు ఎవరైనా మిస్ అయితే ఇప్పుడు ఈ సినిమాని చూడొచ్చు. ఇక ఈ సినిమాకి థమన్ సంగీతం అందించాడు. అలాగే యూవీ క్రియేషన్స్ నిర్మాణం వహించారు.






## సల్మాన్ ప్రాజెక్టు టైటిల్.. మాన్‌స్టర్?

బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్, టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ చిత్రానికి సంబంధించి క్రేజీ అప్‌డేట్ వైరల్ అవుతుంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రానికి 'మాన్‌స్టార్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేసినట్టు బీ టౌన్‌లో వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రబృందం అధికారికంగా ప్రకటించలేదు. ఒకవేళ ఇదే నిజమైతే సల్మాన్ ఖాన్ మరోసారి తన మాస్ యాక్షన్ సినిమాతో అలరించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ సరసన లేడీ సూపర్ స్టార్ నయనతార కథానాయికగా నటిస్తుండగా, యాక్షన్ ఎపిసోడ్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ముంబై వేదికగా జరుగుతున్న చిత్ర షూటింగ్‌లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను తెరకెక్కిస్తున్నారు. ప్రేక్షకులకు సరికొత్త థ్రిల్‌ను పంచేలా అంతర్జాతీయ స్టంట్ డైరెక్టర్ల ఆధ్వర్యంలో సన్నివేశాలను రూపొందిస్తున్నట్టు సమాచారం. అన్ని హంగులతో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను వచ్చే ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈద్ 2027 కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇదివరకే అధికారికంగా ప్రకటించారు.

## సూర్యకు జోడీగా డీసీ బ్యూటీ

కోలీవుడ్ స్టార్ నటుడు సూర్య హీరోగా నటించిన చిత్రాలు కరుప్పు అలాగే విశ్వనాథ్ అండ్ సన్స్‌లతో బ్యాక్ టు బ్యాక్ భారీ హిట్స్ కొట్టి మళ్లీ సూపర్ ఫామ్‌లోకి వచ్చేసిన సంగతి తెలిసిందే. ఇక ఈ సినిమాల తర్వాత సూర్య తన కెరీర్ 49వ సినిమాకి రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమాకి యువ దర్శకుడు రీసెంట్ జన నాయగన్ దర్శకుడు హెచ్ వినోద్‌తో సినిమా చేస్తున్నట్టు టాక్ వినిపిస్తుంది. అయితే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌పై మరో ఇంట్రెస్టింగ్ బజ్ వినిపిస్తోంది. ఈ సినిమాలో సూర్య సరసన రీసెంట్ సెన్సేషన్ డిసి బ్యూటీ నటించనున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ సినిమాలో నటించిన ఇద్దరు హీరోయిన్లలో వామికా గబ్బి సూర్య సరసన నటిస్తున్నట్టు టాక్. అలాగే ఈ సినిమాకి మరోసారి సాయి అభ్యంకర్ సంగీతం అందించనున్నట్టు టాక్. సో దీనిపై మరింత క్లారిటీ రావాల్సి ఉంది.





## సెన్సార్ పూర్తి చేసుకున్న సర్దార్-2

కోలీవుడ్ టాలెంటెడ్ హీరోల్లో ప్రముఖ హీరో.. తెలుగు ఆడియెన్స్‌కి బాగా దగ్గరైన హీరో కార్తీ. కార్తీ హీరోగా నటించిన రీసెంట్ సినిమాలు వరుస ఫెయిలవుతూ వచ్చిన సంగతి తెలిసిందే. కానీ అన్ని వైఫల్యాలు వచ్చినప్పటికీ కార్తీ నెక్స్ట్ సినిమాపై మాత్రం భారీ హైప్ సెట్ అయ్యింది. ఆ చిత్రమే సర్దార్-2. దర్శకుడు పి ఎస్ మిత్రన్ తెరకెక్కించిన ఈ సాలిడ్ స్పై యాక్షన్ థ్రిల్లర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఈ సినిమా ఇప్పుడు సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్టు మేకర్స్ కన్ఫర్మ్ చేసారు. సెన్సార్ యూనిట్ ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్‌ని జారీ చేశారు. సో అన్ని వర్గాల ఆడియెన్స్‌ని ఈ చిత్రం అలరించేందుకు సిద్ధం అవుతుందని చెప్పవచ్చు. ఇక ఈ సినిమాలో ఎస్‌జే సూర్య విలన్‌గా నటించగా మాళవిక మోహనన్, రజిషా విజయన్ తదితరులు నటిస్తుండగా సామ్ సి ఎస్ సంగీతం అందిస్తున్నాడు.

## పోస్టర్!


అనన్య పాండే

## అనౌన్స్‌మెంట్ దసరాకేనా..!

నందమూరి కుటుంబం నుంచి మరో తరం హీరోగా మోక్షజ్ఞ ఎంట్రీ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గత కొన్నేళ్లుగా మోక్షజ్ఞ సినీ ఎంట్రీపై అనేక వార్తలు, ఊహాగానాలు వచ్చినప్పటికీ.. ఇప్పటివరకు ఆయన డెబ్యూ మూవీపై అధికారికంగా పూర్తిస్థాయి క్లారిటీ రాలేదు. అయితే తాజాగా మోక్షజ్ఞ ఎంట్రీకి సంబంధించి ఓ ఆసక్తికరమైన ప్రచారం ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. మోక్షజ్ఞ తొలి సినిమా ప్రముఖ దర్శకుడు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో ఉంటుందని గతంలో జోరుగా ప్రచారం జరిగింది. ఈ ప్రాజెక్ట్‌పై అప్పట్లో నందమూరి అభిమానుల్లో కూడా భారీ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే అనుకున్న విధంగా ఆ సినిమా కార్యరూపం దాల్చలేదు. దీంతో మోక్షజ్ఞ డెబ్యూ విషయంలో బాలకృష్ణ మరింత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. తన కుమారుడి మొదటి సినిమా విషయంలో ఎలాంటి తొందరపాటు నిర్ణయం తీసుకోకుండా.. కథ, దర్శకుడు, మేకింగ్, రిలీజ్ ప్లాన్ ఇలా ప్రతి అంశాన్ని పక్కాగా సిద్ధం చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. తాజా సమాచారం ప్రకారం.. రాబోయే దసరా పండుగ సందర్భంగా మోక్షజ్ఞ డెబ్యూ సినిమాను అధికారికంగా లాంచ్ చేసేందుకు ముహూర్తం ఖరారు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. మోక్షజ్ఞ డెబ్యూ మూవీ విషయంలో మరో ఆసక్తికరమైన విషయం కూడా చర్చకు వస్తోంది. సినిమా పూజా కార్యక్రమాలు జరిగే రోజునే మూ రిలీజ్ డేట్‌ను సైతం ప్రకటించేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. వ ఏడాది సమ్మర్ కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తేవొచ్చనీ ప్రచారం జరుగుతోంది. తండ్రి బాలకృష్ణకున్న మా ఇమేజ్‌కు తగ్గట్టుగా కాకుండా.. తనకంట ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో మోక్షజ్ఞ సిద్ధమవుతున్నట్లు టాక్





## ఇంకొకసారి ఇలాంటి రిస్క్ చేయను

టాలీవుడ్ హీరో సుహాస్, తమిళ నటుడు సూరి ప్రధాన పాత్రల్లో నటించిన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా చిత్రం 'మండాడి'. సెప్టెంబర్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూల్లో ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు సుహాస్. ఈ సినిమా క్లైమాక్స్‌లో చేసిన రిస్క్ గురించి తాజాగా వెల్లడించారు. "సముద్రంలో షూటింగ్ చేసేటప్పుడు చాలా భయపడ్డాను. ఆ సమయంలో జీవితమంటే ఏంటో తెలిసింది. షూటింగ్ అయిపోయాక సముద్రానికి దండం పెట్టాను. బతికించినందుకు థాంక్స్ అంటూ బయటకు వచ్చాను. నాకే కాదు.. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ ఇలానే అనిపించింది. మూడునాలుగుసార్లు బతికిపోయాం అనుకున్న సందర్భాలూ ఎదురయ్యాయి. కెమెరామెన్లు సముద్రంలో పడిపోయారు. బోట్లు తిరగపడే సందర్భాలు వచ్చాయి. మేం నీళ్లలో పడ్డా నేను ఇప్పటివరకూ ? చేసిన సినిమాల్లో అత్యంత రిస్క్ చేసిన సినిమా ఇదే. మరోసారి ఇంత రిస్క్ ఉన్న సినిమా చేయను. ఎందుకంటే అన్నిటికంటే జీవిత ముఖ్యం కదా!" "ఈ కథ బాగుంది. అందుకే మొండిగా ముందుకు పోయాం. నిర్మాతలు ఏ విషయంలోనూ రాజీ పడకుండా తీశారు. వాళ్లు మనపై నమ్మకంతో చేస్తున్నప్పుడు మనం కూడా అలానే ప్రాణం పెట్టి చేయాలి. 45 రోజులు సముద్రంలోనే క్లైమాక్స్ మొత్తం షూట్ చేశాం. ఈ షెడ్యూల్ తర్వాత నా చాలా మార్పు వచ్చింది. ముఖ్యంగా చాల విషయాల్లో భయం పోయింది. నా జీవితంలో అది ఒక కొత్త అనుభవం. సముద్రంలో సిగ్నల్ ఉండదు. ఫోన్లు పనిచేయవు. విరామం సమయంలో బోట ఉన్న వాళ్లతో మాట్లాడుతూ గడిపేశా" అ సుహాస్ చెప్పారు. ఇక తన సహ నటుడు సూరి గురించి మాట్లాడుతూ.. ఆయన చాలా త్వరగా కలిసిపోతారని.. సెట్స్‌ను సరదాగా నవ్వించేవాడని తెలిపారు. అందరితోనూ అలానే ఉంటాడని చెప్పార

